వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం 28 మే 2026

క్రషర్ స్థలాన్ని పరిశీలించిన జేసి

దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దువ్వూరు రెవెన్యూ గ్రామ పొలంలో స్టోన్ క్రషర్ కు అవసరమైన స్థలాన్ని జేసి నిధి మీనా బుధవారం పరిశీలించారు. ప్రొద్దుటూరుకు చెందిన స్టోన్ క్రషర్ కు సంబంధించిన వ్యక్తులు క్రషర్ ఏర్పాటు చేసుకునేందుకు 1450 సర్వే నెంబర్ లో స్థలం కావాలని దరఖాస్తు చేసుకోగా జేసీ ఆ స్థలాన్ని పరిశీలించారు. గతంలో అక్కడ క్రషర్ ఏర్పాటు చేశారని తిరిగి ఏర్పాటు చేసేందుకు స్థలం ఇవ్వాలని కోరారు. అందువల్ల జేసి ఆ స్థలాన్ని పరిశీలించారు. అలాగే దువ్వూరు రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న రీ సర్వేపై కూడా ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంజీవరెడ్డి, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన వైసిపి ఎన్నారై కువైట్ సెల్ నేతలు

రాజంపేట,మే 27 ప్రభాతవార్త

వైయస్ జగన్ కు చిత్రపటాన్నీ బహుకరిస్తున్న వైసీపీ కువైట్ ఎన్నారై నేతలు

వైసీపీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయములో వైసీపీ కువైట్ కో కన్వీనర్ కాపు నాయకులు మర్రి కళ్యాణ్ ,కువైట్ టీం ఈవెంట్ అధినేత రవి కుమార్ రెడ్డి , బెహరిన్ కన్వీనర్ ఓర్సు నాగరాజు కలిశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న గల్ఫ్ లో ఉన్న ప్రస్తుత పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నరని, పార్టీ అధినేతను కలవడం చాల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్ కు ఓ చిత్రపటాన్ని వైసిపి ఎన్ఆర్ఐ నేతలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ కన్వీనర్ ఆలూరు సాంబశివ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

- ప్రజాభీష్టమే పార్టీ జెండా, అజెండా
- స్థానిక ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడాలి
- టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు
- నియోజకవర్గంలో అంబరాన్ని అంటిన పసుపు సంబరాలు

రాజంపేట, మే 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు ప్రజాభీష్టమే ధ్యేయంగాపనిచేస్తుందని, ప్రజల కష్టసుఖాలే పార్టీ జెండా, అజెండాగా మారాయని, తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని, దేశమంతా ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తుందని ఇది చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమైందని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్ రాజు అన్నారు. రెండు రోజులపాటు జరగనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని రాజంపేట నియోజకవర్గం లోని పది క్లస్టర్లలో పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రతి మండలంలో పసుపు సంబరాలు అంబరాన్ని అంటాయి. పార్టీ శ్రేణులు జోరుగా హుషారుగా మహానాడు సంబరాల్లో పాల్గొన్నారు. నవీన్ చంద్ర కళ్యాణమండపం, సిటీ కళ్యాణమండపం లో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి మహానాడుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక సంచలనం అన్నారు .దేశ రాజకీయాల్లో పార్టీ ఆవిర్భవించిన కొద్ది రోజుల్లోనే అధికారం చేపట్టి దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. నాడు నేడు అదే దారిలోనే తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందన్నారు. ప్రస్తుత దేశ రాజకీయాల్లో అందరూ రాష్ట్రం వైపు చూసేలా క్వాంటం కంప్యూటర్,అభివృద్ధి, సుపరిపాలన, అధునాతన పరిశ్రమలు, రక్షణ శాఖ అవసరమైన ఆధునిక యుద్ధ విమానాలకు సంబంధించిన తయారీ లాంటి ఎన్నో పరిశ్రమలు నేడు రాష్ట్రంలో వచ్చాయంటే అందుకు రాష్ట్రం వైపు ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంను చూసి అన్నారు. చంద్రబాబు విజన్ నేడు దేశానికి దిశా నిర్దేశంగా మారిందన్నారు. పార్టీ కుటుంబ సభ్యులకు పసుపు జెండా అండా దండా అన్నారు.పసుపు జెండా అభివృద్ధికి సంక్షేమానికి చిరునామాని అభివర్ణించారు. ఆత్మగౌరవంకి పుట్టినిల్లు టిడిపి అన్నారు. అందులో సభ్యునిగా ఉండడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తామన్నారు.తెలుగుదేశం పార్టీతో రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్నారు.ప్రతి కార్యకర్తకు అటువంటి గౌరవం ఇవ్వడం ఒక తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఆయన తెలియజేశారు.సామాన్య కుటుంబంలో పుట్టిన కార్యకర్తలకు కూడా సముచిత స్థానం కల్పించడం తెలుగుదేశం లోనే సాధ్యమని,సామాన్య రైతు కుటుంబాలలో జన్మించిన వారికి కూడా దేశం గర్వించదగ్గ నాయకులుగా తయారుచేసే ఏకైక పార్టీ తెలుగుదేశం అని,దేశానికి జాతీయ జెండా ఎంత అవసరమో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ జెండా అంతే అవసరమని చమర్తి పేర్కొన్నారు. రెండు రోజులు పాటు జరిగే వేడుకలలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ దిశా నిర్దేశంతో ప్రతి నాయకుడు కార్యకర్త రాష్ట్ర భవిష్యత్తుకు మంచి జరిగేలా కలిసి ముందుకు నడుద్దామని కోరారు. రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి నాయకులు కార్యకర్తలు బలంగా ఉన్నారని,అందరం కలిసి తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని బలపరిస్తూ భవిష్యత్తులో రాబోయే అన్ని ఎన్నికలలోను ప్రతి గ్రామంలో పసుపు జెండా ఎగిరేలా కలిసి ముందుకు నడుద్దామని ఆయన పిలుపునిచ్చారు.అభివృద్ధి విషయంలో రాజంపేటలో అతి త్వరలోనే అభివృద్ధి సంక్షేమంతో పాటు నిరుద్యోగ యువతకు భరోసా కల్పించేలా కార్యక్రమాలు ఉంటాయని,మంచి జరగాలన్నా,అభివృద్ధి కావాలన్నా, కార్యకర్తకు భరోసా కావాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని

4వ పేజీలో

ప్రొద్దుటూరులో వర్చువల్ మహానాడు

మొదటిరోజు విజయవంతం

భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు



ప్రొద్దుటూరు మే 27 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పట్టణంలో తొలిసారిగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వర్చువల్ మహానాడు కార్యక్రమం మొదటిరోజు విజయవంతమైంది. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిన ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేశారు. కార్యక్రమ ప్రాంగణం మొత్తం పసుపు జెండాలు, పార్టీ బ్యానర్లు, నాయకుల ప్లెక్సీలతో కళకళలాడింది. ఉదయం నుంచే కార్యకర్తలు భారీగా తరలివచ్చి నినాదాలతో సందడి చేశారు. ఈ వర్చువల్ మహానాడు కార్యక్రమానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యం వహించగా, టీడీపీ నాయకులు నంద్యాల కొండారెడ్డి, సురేష్ నాయుడు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, పట్టణ టీడీపీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ కొత్తపల్లి సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జ్‌ల నేతృత్వంలో వివిధ ప్రాంతాల నుంచి కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని నియోజకవర్గ మహానాడు ఇంచార్జ్ భావన పరిశీలించారు. కార్యక్రమ నిర్వహణ,

2వ పేజీలో

బద్వేల్‌లో వైభవంగా 'మహానాడు'

పసుపుమయమైన రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం

బద్వేల్ అర్బన్, మే 27 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలో మహానాడు వేడుకలు అంబరాన్నంటాయి. మహానాడు అత్యంత వైభవంగా, జనసందోహం మధ్య ఈ కార్యక్రమం నిర్వహించబడింది. స్థానిక రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం వేదికగా జరిగిన ఈ మహానాడు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. కళ్యాణమండపం పరిసరాలన్నీ పసుపు తోరణాలు, జెండాలతో నిండిపోయి, ఒక పసుపు సాగరాన్ని తలపించాయి. కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం టిడిపి జెండాను ఎగరవేశారు, ఈ కార్యక్రమమానికి ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి తుగ్గలి నాగేంద్ర హాజరయ్యారు, ముందుగా ముఖ్య నాయకులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. అనంతరం తెలుగుజాతి గర్వించదగ్గ నాయకుడు, నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. "బద్వేల్ చరిత్రలోనే నిలిచిపోయేలా ఇంతటి భారీ ఎత్తున మహానాడు జరగడం గర్వకారణం. కార్యకర్తల ఉత్సాహమే పార్టీకి కొండంత బలం."అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి,అన్నారు, పార్టీ నాయకులు కార్యకర్తలుతో నిండిపోయిన కళ్యాణమండపం ఈ మహానాడు కార్యక్రమానికి బద్వేల్ పట్టణం నలుమూలల నుండి దాదాపు 3,000 మందికి పైగా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. కళ్యాణమండపం లోపల, బయట ఎటు చూసినా కార్యకర్తల కోలాహలమే కనిపించింది. ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా మహానాడు ఇంత పెద్ద ఎత్తున విజయవంతం కావడం సంతోషంగా ఉందన్నారు. రాఘవేంద్ర గ్రాండ్ కళ్యాణమండపం పసుపు కలర్‌తో కలకలలాడుతూ నిండిపోవడం కార్యకర్తల ఐక్యతకు, పట్టుదలకు నిదర్శనమని ఆయన కొనియాడారు. పార్టీ బలోపేతానికి డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని వారు వివరించారు, గ్రామ స్థాయి నుంచి సోషల్ మీడియా వరకు పార్టీ సిద్ధాంతాలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే మహానాడు తీర్మానాలు పార్టీ భవిష్యత్ కార్యాచరణ

3వ పేజీలో

నాపై చేసిన ప్రతి ఆరోపణపై

ప్రమాణానికి సిద్ధం

- మా ప్రభుత్వం వస్తే ప్రతి అక్రమానికి లెక్క తేలుస్తాం
- వివేకా కేసులో ఎక్కడైనా ప్రమాణానికి సిద్ధం
- బ్లాంక్ చెక్కు కాదు.. బ్లాక్ చెక్కు కూడా ఇవ్వలేదు
- రాజకీయాలు కాదు.. వ్యక్తిగత హననమే టీడీపీ అజెండా
- వైఎస్సార్ కుటుంబంపై విమర్శలు చేస్తే ఊరుకోం

పులివెందుల,మే 27, ప్రభాతవార్త :

వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జై జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అనేక అంశాల మీద ఆయన మాట్లాడారని ముఖ్యంగా అమరావతిలో ఈ ప్రభుత్వం చేస్తున్న ఖర్చు నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు 20వేల 400 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు రుజువులతో మాపించారని అమరావతిలో భవనాల అద్దాలకు పెట్టే ఖర్చుతో రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న మెడికల్ కళాశాలల నీటిని పూర్తి చేయవచ్చని స్పష్టం చేశారన్నారు. పెట్రోల్ డీజిల్ పై రాష్ట్ర ప్రభుత్వం 33 రూపాయిలు రాష్ట్ర పండుగ తీసుకుంటుందని ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే పన్ను తగ్గించి ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ధరలు పట్టించకపోవడంతో రాష్ట్ర వాతావరణ తగ్గించుకుని ధరలు తగ్గించాలని కోరారు అన్నారు. ఆరోగ్యశ్రీ అట కెక్కింది ప్లీజ్ రియంబర్స్మెంట్ పూర్తిగా నిర్వీర్యం అయిందని ఇలా ప్రజా సమస్యలపై గంటన్నర పాటు మాట్లాడారని ప్రతిసారి గొడ్డలి పార్టీ గొడ్డలి పార్టీ అంటున్నారని

3వ పేజీలో

ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి

మహానాడు కార్యక్రమాన్ని వీక్షించిన మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్చార్జ్

బద్వేలు, మే 27, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి మహానాడు కార్యక్రమం సందర్భంగా బుధవారం తమ నివాసంలో పార్టీ జెండాను ఎగురవేసి, స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహానాడు కార్యక్రమాన్ని తమ నివాసంలో టీవీ ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళా శక్తికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. వచ్చి తప్ప తలపై అవగాహన కల్పిస్తూ దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత టీవీ బస్సు సౌకర్యం, తల్లికి వందనం వంటి పథకాల తో మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే మహిళలకు అన్ని రంగాల్లో రిజ ర్వేషన్లు కల్పించడం, మహిళా క్రీడాకారులను ప్రోత్సహించడం వంటి చర్యల ద్వారా మహిళా సాధికారతకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. బీసీల సంక్షేమం, దళితుల అభ్యున్నతి కోసం పలు పథకాలను తీసుకొస్తూ, రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకురావడంలో ప్రభుత్వం చొరవ చూపుతోందని తెలిపారు. ఉద్యోగ కల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు వెంగళరెడ్డి ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, ఎల్ ఎస్ వి డ్యామ్ చైర్మన్ రెడ్డి, ఝాన్సీ, ఇటికెల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి

దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, భాస్కర్ లో తెలిపారు. బుధవారం మండల పరిధిలోని జిల్లెల్ల, భాకరాపురం గ్రామాల్లో బడి పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేంద్ర, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ

ఏర్పాట్ల పరిశీలన

అకాల వర్షాలతో నష్టపోయిన అరటి తోటలను సందర్శించిన కలెక్టర్

పాఠశాలలు ప్రారంభానికి ముందే స్మార్ట్ కిచెన్లు సిద్ధం చేయాలని ఆదేశం

పులివెందుల మే 27, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గ పర్యటనలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి బుధవారం వేముల మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పనులను పరిశీలించారు. మొదటగా గొందిపల్లె గ్రామంలో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) నిర్వహణకు సంబంధించి జరుగుతున్న సన్నాహక ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలను తనిఖీ చేసి, హౌస్ సర్వే కార్యక్రమంలో పాల్గొని గ్రామస్థులతో మాట్లాడారు. ఎన్యుమరేషన్ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మేడపెంట గ్రామంలో ఇటీవల అకాల వర్షాలు, ఈదురు గాలులకు నేలకొరిగిన అరటి పంటలను కలెక్టర్ పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో కలిసి పంట నష్టం ప్రాథమిక నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.తదుపరి వేముల మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు చేపడుతున్న ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చిన కలెక్టర్, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలల పునఃప్రారంభం నాటికి స్మార్ట్ కిచెన్ షెడ్లను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మలికార్జునుడు, పులివెందుల ఆర్డీవో చిన్నయ్య, డిహెచ్ఓ సతీష్ కుమార్, డిఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, పీఆర్ ఎస్ఈ మద్దన్న, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఏడుకొండలు, స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సమగ్ర విచారణను పరికిస్తున్న కలెక్టర్

సిద్ధవటంలో ఘనంగా మహానాడు వేడుకలు

టిడిపి జెండా ఆవిష్కరించిన టిడిపి నేతలు

సిద్ధవటం, మే 27 ప్రభాతవార్త

సిద్ధవటం గ్రామ శివారులోని ఉషా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో మహానాడు సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాటు చేశారు మంగళవారం టిడిపి జెండా ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పార్టీ స్థాపించిన 9 నెలలకే ప్రజల ఆశీస్సులతో ఎన్టీఆర్ చరిత్ర సృష్టించి అధికారం చేపట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించాడని టిడిపి నేతలు పేర్కొన్నారు. మహానాడు వేదిక కు పసుపు సైన్యం కదిలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది మహిళలు పెద్ద ఎత్తున చేరుకొని జై ఎన్టీఆర్ అంటూ వినాదాలు చేశారు పేదవాడు కడుపునిండా అన్నం తినేందుకు కిలో బియ్యం రెండు రూపాయలు పథకం పెట్టి పేద బలహీన వర్గాల కుటుంబాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి నేతలు పేర్కొన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న ఎల్ఈడి స్క్రీన్ పై దృశ్యాన్ని టిడిపి నేతలు తిలకించారు వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల రోడ్లు గుంతలుగా ఉండేవని రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్లు అభివృద్ధి చెందాయని అమరావతి రాజధానిని అడ్డుకొని భూములు ఇచ్చి రైతులపై తప్పుడు కేసులు పెట్టిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు యువ నాయకుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని మహానాడులో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రాజశేఖర్, యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పార్ల సంజీవ రాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్ నాగరాజు నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగమునిరెడ్డి మండల ఉపాధ్యక్షులు వీరనాల రామచంద్రయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు, సయ్యద్ జవహర్ భాష మల్లు సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య, రాజంపేట నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు చెంచయ్య నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, రైతు విభాగపు కన్వీనర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర వాణిజ్య అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, టిడిపి మండల మాజీ కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి ఉప్పరపల్లి టిడిపి సీనియర్ నేత పుత్తబాబు, మాజీ సర్పంచులు భవనాసి ఓబులయ్య లింగంపల్లి వెంకటేశ్వర్లు వెలుగుపల్లి సుబ్బారెడ్డి పల్లె సుబ్బరాయుడు ఈశ్వరయ్య నాయుడు అక్కిశెట్టి మనీ గంగారెడ్డి కృష్ణారెడ్డి ఎద్దుల శీను మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి పార్ల రాంప్రసాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు అయ్యప్ప పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వచ్చిన నాయకులకు కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాటు చేయడమైనది.

గోవధ, జంతువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి : విహెచ్‌పి

ముద్దనూరు, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలో గోవధ, జంతువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహశీల్దార్ అలీ ఖాన్, ఎస్ఐ మధుసూదన్ రెడ్డిలకు విహెచ్‌పి ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విహెచ్‌పి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో అమలులో ఉన్న ఆంధ్రప్రదేశ్ గోవధ మరియు జంతువుల నిషేధ చట్టం-1977ను మండలంలో కఠినంగా అమలు చేయాలని కోరారు. గోవధ, జంతువుల అక్రమ రవాణాపై హైకోర్టు ఆదేశాలు, జిల్లా ఎస్పి చేసిన ప్రకటనలను అధికారులు పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ రవాణా, జంతువుల వధలు జరగకుండా బీట్ పోలీసులు, విలేజ్ పోలీస్ ఆఫీసర్ల ద్వారా ముందస్తు నిఘా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పండుగలు, స్థానిక జాతరల సమయంలో జంతు బలులు జరగకుండా ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మండల పరిధిలోని జాతీయ రహదారులపై ప్రత్యేక పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, హైవే మార్గాల్లో వెళ్లే అనుమానాస్పద వాహనాలు, కంటైనర్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై, జంతువుల పట్ల క్రూరత్వానికి పాల్పడే వ్యక్తులపై పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి ప్రతినిధులు సుధాకర్ యాదవ్, మధుసూదన్ యాదవ్, వెంకటేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త బస్టాండ్ రోడ్డులో ప్రమాదకర గుంత.. పూడ్చాలని డిమాండ్

ముద్దనూరు, మే 27 ప్రభాతవార్త :



స్థానిక పట్టణంలోని బాలుర హైస్కూల్ నుంచి కొత్త బస్టాండ్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై తవ్విన గుంత ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో నెల రోజుల క్రితం చేపట్టిన పనుల కోసం ఈ గుంతను తవ్వి, అనంతరం పనులను పూర్తి చేయకుండా అలాగే వదిలేయడంతో ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంత తవ్విన ప్రాంతంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, భద్రతా చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంత స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే భయాందోళనకు గురవుతున్న పరిస్థితి నెలకొందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ఒకటి రెండు సందర్భాల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారని స్థానికులు తెలిపారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకునేలోపే పంచాయతీ ఉన్నతాధికారులు స్పందించి గుంతను వెంటనే పూడ్చివేయాలని లేదా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వైసీపీ పాలనలోనే ప్రొద్దుటూరు అభివృద్ధి సాధ్యం

ప్రశాంత వాతావరణంలో జీవించిన ప్రజలు

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు మే 27 ప్రభాతవార్త

గత వైసిపి పాలనలో ప్రతిపక్ష పార్టీలపై ఎలాంటి దాడులు కానీ కేసులు నమోదు చేయడం కానీ లేకుండా ప్రజలు శాంతియుత వాతావరణంలో జీవనం గడిపేలా పాలన చేశామని ప్రొద్దుటూరు అభివృద్ధి వైసిపి పాలనలోనే సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాదరెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రశాంత పాలన అందించి అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. రోడ్లు, కాలువలు, పార్కులు, ట్రాఫిక్ సమస్య పరిష్కారం, పెన్నానదిపై బ్రిడ్జి, కూరగాయల మార్కెట్ వంటి పనులు చేపట్టామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో పాఠశాలల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి, 50 ఏళ్లకే పింఛన్, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారిందని, ఇసుక అక్రమ రవాణా, గోవా మద్యం విక్రయాలు, జూదం పెరిగిపోయాయని విమర్శించారు. ఎస్ఎస్ మాల్ ఘటనలో రాళ్లు రువ్వుకున్న టీడీపీ ఇరు వర్గాలపై పోలీసులు సుమోటో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టీడీపీ నాయకుడు నంద్యాల కొండారెడ్డి వర్గాల మధ్య ఆధిపత్య పోరాటాల వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు.

ట్యాంకర్ల సహాయంతో వర్షపు నీరు తొలగింపు

యర్రగుంట్ల మే 27,ప్రభాతవార్త:

యర్రగుంట్లలో బుధవారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ శేషఫణి ఆధ్వర్యంలో పట్టణంలోని రోడ్లను శుభ్రం చేశారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీరు నిలిచిన ప్రదేశాలలో ట్యాంకర్ల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ మన పరిసర ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంచడం వల్ల పట్టణం మొత్తం పరిశుభ్రంగా ఉంటుందన్నారు.

ఘనంగా వర్చువల్ మహానాడు నిర్వహణ

ముద్దనూరు, మే 27, ప్రభాతవార్త:

స్థానిక మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ దేవగుడి చదిపిరాళ్ల నారాయణరెడ్డి పార్టీ కార్యకర్తలతో కలిసి టిడిపి పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహానాడు పార్టీకి దిశానిర్దేశం చేసే ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయాలు, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, పార్టీ బలోపేతంపై నాయకులు చర్చించారు. అలాగే పార్టీ భవిష్యత్ కార్యాచరణ, గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్‌చార్జి చింతా శివరామిరెడ్డి, రంగారెడ్డి, అబ్దుల్ ఖాదర్, పురుషోత్తం, ఉత్తమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేష్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల కమిటీ సభ్యులు, క్లస్టర్ యూనిట్ సభ్యులు, బూత్ ఇన్‌చార్జులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెహ్రూ గొప్ప దేశభక్తుడు, దార్శనికుడు

వేంపల్లె మే 27 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధుడు, భారత తొలి ప్రధాని, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతరత్న స్వర్గీయ పండిట్ నెహ్రూ 62వ వర్ధంతిని బుధవారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ ఆగర్భ శ్రీమంతుడు,ఉన్నత విద్యావంతుడు అయినప్పటికీ గాంధీజీ పిలుపుమేరకు పండిట్ నెహ్రూ స్వాతంత్ర్య ఉద్యమంలో దూకి సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా ఉద్యమం ఇలా అన్ని ఉద్యమాలలో పాల్గొన్నారు. 9సార్లు జైలుకు వెళ్లి 9 సంవత్సరాలు దుర్భర జైలు జీవితం గడిపారు. ఐఐటి, ఐఐఎం, ఎయిమ్స్, డిఆర్‌డిఓ, ఎల్ఐసి, ఇస్రో, బీహెచ్ఈఎల్, ఓఎన్జిసి, బెయిల్ లాంటి అనేక ప్రతిష్టాత్మకమైన సంస్థలు స్థాపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువ కుమార్‌రెడ్డి, రామకృష్ణ, చాగలేటి వెంకటేశు, నర్రెడ్డి అలివేలమ్మ,అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు, నామా వినయ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు ఘనంగా ముగిసిన మహానాడు..

సుండుపల్లి, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బెస్తపల్లి నందు అలాగే సుండుపల్లి ఏంసిఆర్ కల్యాణమండపం నందు నిర్వహించిన మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజంపేట నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా నాయకులు, కార్యకర్తలు కలిసి చిట్టిబాబుకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కళ్ళే. రెడ్డెప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ బాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి యూసుఫ్ ,గ్రామ అధ్యక్షులు సుబ్బరామయ్య, శివరాం నాయుడు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం చిట్టిబాబు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ మహానాడు తెలుగు దేశం పార్టీకి ఎంతో ప్రత్యేకమైన వేదిక అని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి ప్రజల సంక్షేమం, సామాన్యులకు రాజ్యాధికారం కల్పించడం, గ్రామీణ అభివృద్ధి వంటి అంశాలపై టిడిపి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని, యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మహానాడు విజయవంతానికి సహకరించారు. సభ ప్రాంగణం మొత్తం టిడిపి నినాదాలతో మార్మోగింది. ప్రజల ఆశయాల సాధనలో తెలుగు దేశం పార్టీ ఎప్పటికీ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు.

ఘనంగా మహానాడు

నందలూరు మే 27 ప్రభాతవార్త :

కడప రోడ్డు లోని విజయ కన్వెన్షన్ సెంటర్ నందు బుధవారం నాడు మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలంలోని అన్ని పంచాయతీల నుంచి భారీ సంఖ్యలో టిడిపి కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేకంగా కనిపించింది. మహానాడు విజయవంతం కావడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల విజయసాగర్, సింగల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ పల్లె సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, చుక్క యానాది, ఉప్పు శెట్టి రెడ్డయ్య, చామంచి పెంచలయ్య, తాటి సుబ్బరాయుడు, మహబూబ్ బాషా పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడు హాజరైన పుత్త

వీరపునాయునపల్లి మే 27, ప్రభాతవార్త.

వీరపునాయునిపల్లి మండల కేంద్రంలోని విఆర్ఎస్ డిగ్రీ కళాశాల నందు బుధవారం మహానాడు కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహించాయి ఈ కార్యక్రమానికి కమలాపురం టిడిపి ఇన్చార్జ్ పుత్త నరసింహారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కార్యకర్తలతో కలిసి వర్చువల్ విధానంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ రెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాల సాధనే లక్ష్యంగా మహానాడు వేడుకలు

వాడవాడలా పసుపు జెండాలతో కళకళలాడిన మహానాడు

క్లస్టర్ల వారీగా భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు

వేంపల్లె: మే 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పసుపు పండుగ మహానాడు 2026 కార్యక్రమం వేంపల్లె మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. మే 27, 28 తేదీల్లో క్లస్టర్ల వారీగా నిర్వహిస్తున్న మహానాడు సమావేశాలు పసుపు పండుగను తలపిస్తున్నాయి. పసుపు జెండాలతో కళకళలాడిన సభా ప్రాంగణం, భారీ ఫ్లెక్సీలు, పార్టీ నినాదాలు, నాయకుల సందేశాలతో సభా ప్రాంగణం రాజకీయ ఉత్సాహంతో మార్మోగుతోంది. ఈ కార్యక్రమాల్లో ముందుగా మహానాడు ప్రారంభోత్సవంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పించారు."ఎన్టీఆర్ ఆశయాల సాధనే మా ధ్యేయం" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం వేంపల్లె తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని మండల టీడీపీ ఇంచార్జ్ రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రామునిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, పట్టణ అధ్యక్షుడు వేమకుమార్, దేవస్థానం చైర్మన్ రమణ,కుమ్మరాంపల్లి ఇంచార్జి రెడ్డయ్య,మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వల్లీ, మైనారిటీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్,దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, జబిల్లాహ్, ముండోడ్ గౌస్, హుస్సేన్ పీరాన్, షరీఫ్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడే జిల్ నారాయణరెడ్డి ప్రమాణస్వీకారం

రాజుపాళెం, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సంజీవరాయ స్వామి, శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా గోపల్లె గ్రామానికి చెందిన జి.ఎల్ నారాయణరెడ్డి నేడు ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహిస్తున్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

బిజెపి పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు డిమాండ్

ప్రొద్దుటూరు, మే 27, ప్రభాతవార్త

శివాలయంలోని అవినీతి అధికారులపై విచారణ వేగంగా పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు ఒకటవ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు డిమాండ్ చేశారు. ఈ విషయమై ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు సమర్పించిన నగదు, వెండి, బంగారు ఆభరణాలు మాయం కావడం తీవ్రంగా పరిగణించాలన్నారు. ఈ ఘటనపై అధికారులు స్పందించి పూర్తి స్థాయి విచారణ చేపట్టి నిజాలు వెలికితీయాలని ఆయన కోరారు. మాయం అయిన భక్తుల సొమ్ము, ఆభరణాలను రికవరీ చేయాలని, ఇందులో బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో మరింత తీవ్ర ఉద్యమాలు నిర్వహించడంతో పాటు కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

ప్రొద్దుటూరులో వర్చువల్ మహానాడు మొదటిరోజు విజయవంతం

కార్యకర్తల సమన్వయం, వర్చువల్ ప్రసార ఏర్పాట్లపై ఆమె ప్రత్యేక దృష్టి సారించినట్లు నాయకులు తెలిపారు. మహానాడు కార్యక్రమం సజావుగా జరిగేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి 4వ క్లస్టర్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్తున్నామన్నారు. వర్చువల్ మహానాడు ద్వారా రాష్ట్ర నాయకత్వం ఇచ్చే సందేశాలు నేరుగా కార్యకర్తలకు చేరుతున్నాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎప్పటికప్పుడు ఆధునిక విధానాలను అవలంబిస్తూ ప్రజలకు మరింత చేరువవుతోందన్నారు. వర్చువల్ మహానాడు ద్వారా కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొందని చెప్పారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం పార్టీ భవిష్యత్తుకు శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ మహానాడు తీర్మానాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు స్పష్టమైన అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలకంగా మారిందన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో తొలిసారి ఇంత పెద్దస్థాయిలో వర్చువల్ మహానాడు నిర్వహించడం గర్వకారణమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలే బలమని, గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మాజీ సర్పంచి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ మహానాడు కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఐక్యతను మరింత పెంచిందన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. నాయకుల ప్రసంగాలకు కార్యకర్తలు చప్పట్లతో స్పందించారు. చివరగా పార్టీ విజయానికి కృషి చేస్తామని కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ప్రొద్దుటూరులో నిర్వహించిన ఈ వర్చువల్ మహానాడు టీడీపీ శ్రేణుల్లో కొత్త జోష్‌ను నింపిందని నాయకులు పేర్కొన్నారు.



స్వచ్ఛ పదం కార్యక్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

బద్వేలు, మే 27 , ప్రభాతవార్త

నియోజకవర్గంలోని గోపవరం గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో"స్వచ్ఛ పదం" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా NH67 హైవే రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు మరియు చెత్త దిబ్బలను తొలగించారు. ప్రత్యేక అధికారి ఎంపీడీవో వి. శ్రీధర్, డిప్యూటీ ఎంపీడీవో హసీనా, పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎస్. విజయకుమార్ పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

కొత్తిమీర మూట దించుతూ తెగిపోయిన చెవి

రామసముద్రం మే 27 ప్రభాతవార్త

కొత్తిమీర మూట దించుతూ ప్రమాదవశాత్తు చెవి కమ్మకు తగలడంతో చెవి తెగిన సంఘటన బుధవారం రామసముద్రం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం చింతామణికు చెందిన మంజుల(40) రామసముద్రం మండలం నారిగానిపల్లి వద్ద కొత్తిమీర కోసేందుకు కూలీలతో పాటు వచ్చింది. అయితే కోసిన కొత్తిమీర మూటలను వాహనానికి లోడ్డు చేస్తుండగా ప్రమాదవశాత్తు మూట చెవి కమ్మపై జారడంతో కమ్మతో సహా చెవి తెగిపోయి తీవ్ర రక్తస్రావం అయింది. గమనించిన కూలీలు ఆమెను హుటాహుటిన చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యాధికారి నాగరాజు ఆధ్వర్యంలో స్టాఫ్ నర్స్ శిల్ప కుట్లు వేసి చికిత్స చేశారు. సిబ్బంది రమణ, నాగేంద్ర పాల్గొన్నారు.

నాపై చేసిన ప్రతి ఆరోపణపై ప్రమాణానికి సిద్ధం

వాటిని ఖండించడానికి వివరణ ఇవ్వడానికి చివరిలో ఒక ఐదు నిమిషాల పాటు తాను ఎప్పుడూ క్రిమినల్ పాలిటిక్స్ ను ఎంకరేజ్ చేయలేదని మా నాన్న తనకు మంచి చేయడం నేర్పించాడనీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవడం నేర్పించారని మాట్లాడితే దానిని పట్టుకుని గడిచిన వారం రోజులపాటు విరామం లేకుండా ముఖ్యమంత్రి స్థాయి నుంచి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు స్థానిక టిడిపి నేతలు ఇస్తానుసారంగా దివంగత నేత రాజారెడ్డిని రాజశేఖర్ రెడ్డిని కూడా విమర్శించారని అన్నారు. ప్రజా సమస్యలపై గంటన్నర పాటు మాట్లాడితే వాటికి సమాధానం ఇవ్వలేదు కానీ చివరిలో అనిన మూడు మాటలను పట్టుకుని నోరు అదుపుతప్పి జగన్మోహన్ రెడ్డిని మాట్లాడిన మాటలకు కార్యకర్తల సమావేశంలో కౌంటర్ గా నేను మాట్లాడాల్సి వచ్చింది అన్నారు. స్వయంగా బీటెక్ రవి సీఎం జగన్మోహన్ రెడ్డి నాపై ఒక్క నిమిషం దృష్టిపెడితే నేను బ్రతికి ఉండను అని చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు. డైవర్షన్ రాజకీయాలతో వ్యక్తిగత హననానికి టిడిపి నేతలు పాల్పడుతున్నారన్నారు. విజయసాయిరెడ్డిని కలిశారని నాకు తెలిసిన విషయాన్ని చెబితే తానే పలుమార్లు కలిశానని నితిన్ రెడ్డిని కలిశానని మొత్తం అందరికీ తెలిసేలా చెప్పారన్నారు. తనబోయి తన్నించుకోవడం అంటే ఇదే అన్నారు. ఇక ఉలిమెళ్ళ విషయం గుర్తు చేసినందుకు బీటెక్ రవికి కృతజ్ఞతలు అన్నారు. ఉల్లి మెల్లలో ఉన్న నా తోటకు వచ్చి 2014లో జనరల్ ఎలక్షన్స్ కు ముందు బీటెక్ రవి వచ్చి మా ఊరిలో కక్షలు ఉన్నాయి ఇరువు వర్గాల వారిని చంపుకున్నాము మాకు కసునూరు ఎంపీటీసీ వదిలేయండి మేము ఇవ్వకుంట్ల ఎంపీటీసీ వదిలేస్తామని ప్రతిపాదన చేస్తే అందుకు మేము అంగీకరించామని సతీష్ రెడ్డి తమ్ముడు విష్ణు ప్రచారానికి వస్తే గ్రామానికి కూడా ప్రచారం చేయకుండా తిరిగి పంపించారు అని రాజకీయాలంటే ఇష్టం లేదు ఎన్నికల అనంతరం వైకాపా పార్టీలో చేరుతానని చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మేము మాత్రం బీటెక్ రవి వైర వర్గానికి హిమ కుంట్లలో ఎంపీటీసీ స్థానంలో గెలిపించి మండలాధ్యక్షుడు చేసి వారి కుటుంబానికి న్యాయం చేశామన్నారు. కానీ బీటెక్ రవి తప్పుడు కథనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. 1952 నుంచి మా అబ్బా క్లాస్ వన్ కాంట్రాక్టర్ అని అప్పట్లోనే కదిరి ఘాట్ రోడ్డు రైల్వే కోడూరు నుంచి రేణిగుంట వరకు రైల్వే లైన్ నిజామాబాద్ వద్ద డిచ్పల్లి రిజర్వాయర్ ఇలా రోడ్డు ఇరిగేషన్ రైల్వే అన్ని రకాల పనులను చేయించారన్నారు 1960 లోనే ఇంపోర్టెడ్ కార్లు మూడు ఉండేవని అలాంటి గొప్ప వ్యక్తిని చులకనగా ఎలా మాట్లాడుతారో నువ్వు అసలుకు మనిషివేనా అని ప్రశ్నించారు. రాళ్లకు రంగులు వేసుకొనీ కష్టపడి పని చేయడం తప్పు కాదని నీలాగా ప్రజల సొమ్మును దోచుకుంటేనే తప్పన్నారు. నేను కార్యకర్తల సమావేశంలో రుజువులు ఉన్నాయి కాబట్టే వాస్తవాలు మాట్లాడానని దొంగలు బ్యాంకులు ఖండం వేసినట్లు పులివెందులకు పులివెందుల ప్రజలకు బీటెక్ రవి కన్నం వేశారని చెప్పానన్నారు. వేముల వద్ద ఎన్ సీ ఐ ఎల్ పరిధిలో ఉన్న టిఫిన్ వెరైటీస్ ఖనజ నిల్వలు 2024 నవంబర్ కి ఏడు ఎనిమిది సంవత్సరాలుగా ప్రోగుచేసినవి గుట్టలు గుట్టలుగా ఉన్నాయన్నారు. 2025 జనవరిలో కూటం ప్రభుత్వం వచ్చిన వెంటనే రాత్రికి రాత్రి 90 ట్రక్కులతో తొమ్మిది కోట్ల విలువచేసే బేరైటీస్ ఖనిజాలను తరలించిన చరిత్ర మీది అని సబ్ డివిజన్ అధికారికి ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని అధికార ప్రభుత్వం ఉంది కదా అని మీరు చేసిన తప్పులు ఒప్పులు కావని లారీ నెంబర్లు డ్రైవర్ల నెంబర్లతో సహా అన్ని మా దగ్గర రుజువులు ఉన్నాయని మా ప్రభుత్వం వచ్చిన వెంటనే నీవు చేసిన ప్రతి తప్పుకు మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. చక్రాయపేట మండలం కుమార కాలువ వద్ద మా పార్టీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ఇసుక రీచ్ లేకపోయినా ట్రక్కులతో తరలిస్తున్నారని కలెక్టర్ వరకు సంబంధిత అధికారులు అందరికీ ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని చివరకు మా సర్పంచిని భయపెడుతున్నారన్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే వీటిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలా ప్రకృతి వనరులన్నింటినీ దోచుకున్నది మీరేనన్నారు. మైనింగ్ పోలీస్ రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకుని అక్రమ మైనింగ్ దందా చేస్తున్నది మీరేనని అన్నారు. జిలెటిన్ స్టిక్స్ కూడా విచ్చలవిడిగా దొరుకుతున్నాయని అందుకు కొత్తపల్లి నందు మరణించిన వీఆర్వో నిదర్శనం అన్నారు. అనుమతులు లేని అక్రమ మైనింగ్ లు చేస్తున్నారు అని అన్నారు. మైన్ లో అమ్మయ్య వారిపల్లి కి చెందిన రాముడు చనిపోయిన దిక్కే లేదు అన్నారు. మా చిన్నాన్న వివేకానంద రెడ్డి గెలుపు కోసం మనస్ఫూర్తిగా చిత్తశుద్ధితో పని చేశానని ఆయన ఓటమి పాలు అవడానికి నాకు ఎటువంటి సంబంధం లేదని ఈ విషయంలో ఎక్కడికైనా వచ్చి ప్రమాణం చేయడానికి సిద్ధమన్నారు. సిబిఐ కేసు వాపస్ తీసుకోవడానికి బ్లాంక్ చెక్కు ఇచ్చారని చెప్పిన మాటలు కూడా వాస్తవం లేదు అని బ్లాంక్ చెక్కు కాదు కదా బ్లాక్ చెక్కు కూడా ఇవ్వలేదు అన్నారు. మా చిన్నాన్న హత్యలో నాకు ఎటువంటి సంబంధము లేదని ఇందుకు మీరు ఎక్కడికి వచ్చి ప్రమాణం చేయమన్నా నేను సిద్ధమేనని మీరు సిద్ధమని సవాలు విసిరారు. మా నాన్న భాస్కర్ రెడ్డి ఎర్రచందనం రవాణా చేశారని బీటెక్ రవి చేసిన ఆరోపణలో వాస్తవం లేదని ఈ విషయంలో కూడా మా నాన్నతో కలిసి ప్రమాణం చేయడానికి సిద్ధమన్నారు మీరు కూడా సిద్ధమేనన్నారు. ఎటువంటి హంగామా లేకుండా బీటెక్ రవి నాకు ఒక మెసేజ్ పెడితే ఎక్కడికి కావాల్సింది అక్కడికి వెళ్లి ప్రమాణం చేస్తానని దానిని వీడియో తీసుకుని ప్రెస్ కు ఇవ్వచ్చు అన్నారు. నాపై బీటెక్ రివ్యూ చేసిన ప్రతి ఆరోపణలు అవాస్తమని నేను ప్రమాణం చేయడానికి సిద్ధమేనని నీవు సిద్ధమేనా అని బీటెక్ రవి కి సవాల్ విసిరారు. ఇకమీదటనైనా నోరు అదుపులో పెట్టుకుని వ్యక్తిగత హననానికి పాల్పడకుండా ప్రజా సంక్షేమానికి పాల్పడుతూ ప్రజల మన్నలను పొందడానికి ప్రయత్నించాలని హితవు పలికారు.

బద్వేల్‌లో వైభవంగా 'మహానాడు'

పై నాయకులు కార్యకర్తలకు దృశ్యాన్ని ఉద్దేశం చేశారు, పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాడేందుకు ఈ మహానాడు ఒక దిక్సూచిలా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల నినాదాలతో బద్వేల్ పట్టణం మారుమోగింది. ఈ భారీ విజయంపై పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది. మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ ల ద్వారా భోజన వసతి, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పలువురికి వివిధ రకాల జ్యూసులను అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.వి.ఎన్ ప్రసాద్, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, డాక్టర్ కొంకుల రాంబాబు, రామకృష్ణ, లకిడి విజయభాస్కర్, రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులురెడ్డి, ప్రముఖ కాంట్రాక్టర్ పంగా శ్రీకాంత్ రెడ్డి,సుబ్బారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష, అశోక్ రాజు, మాచుపల్లి కృష్ణారెడ్డి, లక్ష్మీదేవి, ఎస్ ఎల్ వి ఎం పాఠశాల కరస్పాడెంట్ శంకర్ రెడ్డి, కొలవలి వేణుగోపాల్, పల్లె రమేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వడ్లపూడి నాగ భూషణం, బెస్తమల్ల శివ చెవుల కృష్ణమూర్తి, కాంట్రాక్టర్ చిన్న, మురళి, నరసారెడ్డి, కుప్పయ్య, శివ ట్రావెల్స్ సుబ్బరాయుడు యాదవ్, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పులివెందులలో ఉత్సాహంగా హైబ్రిడ్ మహానాడు వేడుకలు

■ పార్టీ జెండా ఆవిష్కరించిన బీటెక్ రవి

■ డిజిటల్ ప్రసారాన్ని వీక్షించిన టీడీపీ శ్రేణులు

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మహానాడు ప్రసంగాన్ని వీక్షిస్తున్న దృశ్యం

పులివెందుల, మే 27, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండు రోజుల "పసుపు పండుగ" హైబ్రిడ్ మహానాడు వేడుకలు పులివెందులలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా పులివెందుల టీడీపీ కార్యాలయంలో పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవి, జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహానాడు డిజిటల్ ప్రత్యక్ష ప్రసారాన్ని పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. పార్టీ అధినేత ప్రసంగం, మహానాడు తీర్మానాలను డిజిటల్ స్క్రీన్‌ల ద్వారా ఆసక్తిగా వీక్షించిన టీడీపీ శ్రేణులు నూతనోత్సాహంతో కనిపించాయి. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, మహానాడు అనేది కేవలం పార్టీ పండుగ మాత్రమే కాకుండా కార్యకర్తలకు దిశానిర్దేశం చేసే చైతన్య వేదిక అని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసి నిర్వహిస్తున్న ఈ హైబ్రిడ్ మహానాడును ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహానాడులో డ్యాన్స్‌ల రచ్చరచ్చ

బద్వేలు, మే 27 ప్రభాతవార్త :

బద్వేలు మహానాడు వేదికగా జరిగిన కార్యక్రమంలో చెన్నంపల్లె వద్ద డ్యాన్స్ ప్రోగ్రామ్‌తో రచ్చరచ్చచేశారు. మహనాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ క్లస్టర్లను ఆదేశించగా బద్వేలులో 12 క్లస్టర్లలో జరిగిన మహానాడు కార్యక్రమాలలో ఉత్సాహం కనిపించలేదు. తెలుగుదేశం కార్యకర్తలనురప్పించేందుకు , ఉత్సాహం రేకెత్తించేందుకు చెన్నంపల్లె వద్ద బ్రేక్ డ్యాన్సులు వేయించారు. ఇది నియోజకవర్గంలో దావానంలా వ్యాపించడంతో కొంతమంది టీడీపీ నాయకులు మండిపడ్డారు. మహనాడు ముఖ్యమంత్రి చంద్రబాబు, నారాలోకేష్‌లు ఇచ్చిన సందేశం తూ.చ.తప్పక పాటిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించకుండా ఇలా బ్రేక్ డ్యాను స్‌లు వేయించి మహానాడు నిబద్ధతను తుంగలో తొక్కడంతో కొంతమంది నాయకులు మండిపడ్డారు. ఒక పక్క మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డిలు మహనాడుకు దూరంగా ఉండడంతో సీనియర్లు మహనాడుకు వెళ్లకపోవడంతో అయోమయంలో ఉన్న కార్యకర్తలు ఈ బ్రేక్‌డ్యాన్స్ రెట్టింపు ఇచ్చిందని ఆ వర్గానికి చెందిన నాయకులు అనుకున్నప్పటికీ ఇది ప్రజలలో విశ్వసనీయతను దెబ్బతీసేలా కనపడిందని చర్చించుకుంటున్నారు. మహనాడులో ముఖ్యమంత్రి చెప్పే సందేశం వింటూ ముందుకు వెళ్లాలి తప్ప ఇలా బ్రేక్ డ్యాన్సులు అశ్లీల నృత్యాలు వేయడం పట్ల సీనియర్లు మండిపడుతున్నారు. మొదటిరోజు సందేశాన్ని వినాల్సిందిపోయి ఇలా డ్యాన్సులతో రచ్చ చేయడం టీడీపీలో చర్చనీయాంశంగా మారింది. వినూత్న రీతిలో ఈకార్యక్రమాన్ని చేపట్టడం, నిబద్ధతకు విరుద్ధంగా చేశారని టీడీపీ నాయకులే మండిపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటుందని, పండుగవాతావరణంలో జరుపుకోవాల్సిన కార్యక్రమాన్ని ఇలా డ్యాన్సులతో రెచ్చగొట్టి కార్యకర్తలకు ఏం సందేశం ఇస్తున్నారని చర్చించుకుంటున్నారు.ఇ ప్పటికే బద్వేలులో టీడీపీ రెండు వర్గాలుగా ఏర్పడి జరుగుతున్న కార్యక్రమంలో డీసీసీ బ్యాంక్ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డికి అప్పచెప్పడంపై అనేకమంది సీనియర్లు వెనకడుగు వేయడమే కాకుండా మహనాడు పట్ల శ్రద్ధ చూపిన దాఖలాలులేవు. టీడీపీపై ఉన్న విశ్వాసం , నమ్మకాన్ని పోగొట్టుకోకుండా టీడీపీ జెండాను ఆవిష్కరించి అనేకమంది టీడీపీ సీనియర్లు మౌనంగా ఉన్నారు. రెండు రోజుల ఈ కార్యక్రమంలో మొదటి రోజే కార్యకర్తలు లేక మహనాడు వెలవెలబోవడంతో కొంతమంది టీడీపీ నాయకులు నిరుత్సాహానికి లోనయ్యారు. ఇలాంటి సమయంలో ఇలాంటి డ్యాన్సు ప్రోగ్రాంలు ఉత్సాహం నింపుతాయని అనుకోవడం పొరపాటని, మహనాడు తెలుగువారికి పండుగలాంటిదని, ఇలాంటి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క్లస్టర్ల ఆద్వర్యంలో సమాయత్తం చేయాల్సి ఉండగా, ఇలాంటి డ్యాన్సు కార్యక్రమాలా ద్వారా చెడ్డపేరు పేరు వస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.

ఓటర్ల జాబితాను
పకడ్బందీగా నిర్వహించాలి

దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:

వచ్చే నెల జరిగే ఓటర్ల జాబితా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఆర్ఓ శాంతమ్మ అన్నారు. జూన్ నెలలో చేపట్టే సర్ నిర్వహణ కార్యక్రమానికి శిక్షణ కార్యక్రమం ఏర్పాట్లను డిప్యూటీ కలెక్టర్ తహసిల్దార్ సంజీవరెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క ఓటరు ఓటర్ల జాబితాలో ఉండాలని, మిగతావారు ఉండరాదని అన్నారు. ఆంధ్ర, తెలంగాణలో ఓట్లను నమోదు చేసుకున్న వారి పేర్లను గుర్తించి, ఒక్క చోట మాత్రమే ఓటు ఉండే విధంగా చూడాలన్నారు. చనిపోయిన వారి జాబితాను, వలస వెళ్లిన వారి జాబితాను క్షున్నంగా పరిశీలించాలని తెలిపారు. జూన్ నెలలో జరిగే ఈ కార్యక్రమానికి అందరూ సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

ఘనంగా మహానాడు

దువ్వూరు, మే 27, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహానాడు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కారపురెడ్డి సంజీవరెడ్డి, రాంబాబు, వెంకటసుబ్బయ్య, ప్రతాప్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమూర్తి పల్లె గ్రామంలో నీటి సమస్య

కలసపాడు, మే 27 ప్రభాతవార్త:

మండలంలోని సిద్ధమూర్తి పల్లి గ్రామంలో నీటి సమస్య ఎక్కువగా ఉన్నదని ప్రజలు ఒక ప్రకటనలో వాపోతున్నారు. అధికారులు దృష్టిలో పెట్టుకొని నీరు సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

విధి నిర్వహణలో
ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక శిక్షణ

బద్వేలు, మే 27 , ప్రభాతవార్త

పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బద్వేల్ పట్టణంలో పోలీసుల మానసిక ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ మరియు విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేందుకు బద్వేలు అర్బన్ స్టేషన్ లో యోగా కార్యక్రమం నిర్వహించారు. పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. యోగా ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత మరియు సేవా సామర్థ్యం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సీఐ కిష్టయ్య, ఎస్సైలు రంగారావు, నాగ చిరంజీవి, కీర్తనతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు స్వయంగా యోగా ఆసనాలు చేస్తూ సిబ్బందికి అవగాహన కల్పించారు.

జాతరో...జాతర...
కన్నుల పండుగగా కోర్టులో గంగమ్మ తిరుణాల

మదనపల్లె, మే 27 ప్రభాతవార్త :

పట్టణంలోని బెంగుళూరు రోడ్డు సమీపంలో ఉన్న కోర్టులో గంగమ్మ జాతర మంగళవారం రాత్రి తిరుణాల కన్నుల పండగగా సాగింది. అర్ధరాత్రి జోళి పాళెం కుటుంబీకులు ఇంటి నుంచి తెచ్చిన పట్టుచీర, సారె, పసుపు, కుంకుమలతో అమ్మవారిని ప్రతిష్టించారు. ఇక్కడ నుండి జాతర ప్రారంభమైంది. తొలిపూజకు పట్టణంలోని ప్రముఖులు, స్థానికులు హాజరై అమ్మవారిని దర్శించుకొన్నారు. బుధవారం వేకువజామున నుండి అమ్మవారికి ఘనంగా పూజలు, అభిషేకాలు జరిగాయి. మహిళలు దీలు, బోణాలు మోసి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయం వద్ద జంతుబలి ఇచ్చారు. ప్రతి ఇంటా పచ్చటి తోరణాలు, రంగురంగుల ముగ్గులు, పలు రకాల వంటలతో కళకలలాడాయి. బెంగుళూరు రోడ్డు, కుమారపురం, గాంధీపురం, సొసైటికాలనీ, రాటకొండ వీధి, అమ్మినేనివీధి, కదిరిరోడ్డు, ఎన్‌టిఆర్‌సర్కిల్ ప్రాంతాల్లో విద్యుత్‌దీపాలు, అమ్మవారి ఫ్లెక్సీలు, చాందీనిబండ్లు ఏర్పాటు చేశారు. పలు గ్రామీణులు కూడా అధికసంఖ్యలో జాతరకు విచ్చేశారు. పట్టణంలోని చాందిని బండ్లు ప్రత్యేక ఆకర్షనీయంగా నిలిచాయి. భక్తులు భారీ సంఖ్యలో రావడంతో క్యూలైన్ ఏర్పాటు చేసి అమ్మవారిని దర్శింపచేశారు. బెంగుళూరు రోడ్డుకు ఇరువైపులా చిల్లర దుకాణాలను భారీగా ఏర్పాటుచేశారు. కొనుగోలు దారులతో రోడ్డు రద్దీగా మారింది. చిన్నపిల్లల ఆట వస్తువులు భారీగా అమ్మకాలు జరిగాయి. ఆలయ అర్చకులు, జాతర కమిటీ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు అమ్మవారికి పట్టుచీర, పసుపు, కుంకుమలను ఉంచి పూజలు నిర్వహించారు. ప్రతిష్టించిన అమ్మవారిని పట్టణంలో చాందిని బండ్లపై ఊరేగింపుచేశారు. మేళతాళాలు బళ్ళారిడ్రమ్స్, చెక్కభజనలు, కోలాటాలు, గ్రామీణ నృత్య ప్రదర్శనలతో ఊరేగింపు సాగింది. అమ్మవారిని ప్రతి ఇంటి ముందు భక్తి శ్రద్దలతో పూజించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ జాతరలో పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం విశేషం.

ఘనంగా మహానాడు కార్యక్రమం..

బ్రహ్మంగారిమఠం మే 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు ఘనంగా నిర్వహించారు. మొదటగా పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతిజ్ఞ చేశారు. మహానాడు పార్టీకి దిశా నిర్దేశం చేసే వ్యక్తి ఎంత ముఖ్యమైన వేదిక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయాన్ని పార్టీ జెండాలు, బ్యానర్లతో నాయకుల చిత్రాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, టిడిపి అబ్జర్వర్ నరసింహులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు సాంబశివారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోలిరెడ్డి ,ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి, పూజా శివయ్య యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ

నిమ్మనపల్లె, మే 27 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలం ముష్టూరు గ్రామంలోని సర్వేనెంబర్ 1243లో రీసర్వే(జీటి) జరుగుతున్న పనులను జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే పనులు వేగవంతంగా, ఖచ్చితత్వంతో పూర్తి చేయాలనిసూచించారు. అనంతరం ఈ పనులను తహశీల్దార్, పీల్డ్ సిబ్బందితో కలిసి రీ సర్వే ప్రక్రియ భూ సరిహద్దుల గుర్తింపు సాంకేతిక వివరాల నమోదు వంటి అంశాలను పరిశీలించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలంలోని సచివాలయం-1, 2లను జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయాల ద్వారా అందిస్తున్న ప్రజాసేవలు, హాజరు నమోదు, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలను అధికారులతో కలసి పరిశీలించారు. ప్రజలకు సకాలంలో సేవలు అందేలా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సచివాలయ వ్యవస్థ పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఓ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎగువ కురవంకలో ఘనంగా
శ్రీ కొల్లాపూర్ అమ్మతల్లి జాతర

మదనపల్లె, మే 27 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలంలోని ఎగువ కురవంకలో ఎరుకల జాతి కుల దైవమైన శ్రీ కొల్లాపూర్ అమ్మ తల్లి జాతరను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న మహిళలు 300మందికి పైగా జ్యోతులు సమర్పించి అమ్మవారి నుంచి మొక్కులు తీర్చుకున్నారు ఈ జాతరను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏకలవ్య గిరిజన పరిరక్షణ సేవా సంఘం అధ్యక్షులు వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ఎస్టి సెల్ ప్రధాన కార్యదర్శి అవుల మల్లికార్జున తన కులస్తులతో కలిసి ఆలయంకు వెళ్లి కొల్లాపూర్ అమ్మతల్లిని దర్శనంచేసుకున్నారు. ఆలయం ముందు జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చుకొన్నారు. స్థానిక భక్తులతో కలసి ఆలయం ముందు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎగువ కురవంక ప్రజలు, ఎరుకల జాతి కులస్థులు, శ్రీ కొల్లాపూర్ అమ్మతల్లిని ఎంతో భక్తిశ్రద్దలతో పూజిస్తారని మహిమగల,ప్రసిద్ది చెందిన శ్రీ కొల్లాపూర్ అమ్మతల్లి స్థానికులకు అన్ని విధాలుగా మంచి చేస్తుందని భావిస్తున్నట్లు ఆవుల మల్లికార్జున పేర్కొన్నారు. తమ కుల దైవమైన శ్రీ కొల్లాపూర్ అమ్మతల్లి జాతరను అందరూ కలసిమెలసిగా పాల్గొని విజయవంతం చేయడం సంతోషమని కొనియాడారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ జాతర కార్యక్రమంలో ఎరుకుల కుల పెద్దలు, బంధువులు, స్నేహితులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



జలధార పనులు
నాణ్యతతో పూర్తి చేయాలి
జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ

మదనపల్లె, మే 27 ప్రభాతవార్త :

జలధార పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని, జలవనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ తెలిపారు. బుధవారం నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె గ్రామ పంచాయితీలో జరుగుతున్న జలధార పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఎంపిడిఓ, తహశీల్దార్, ఏపిఓ, ఇరిగేషన్ ఏఈ, పీల్డ్ సిబ్బందితో కలసి జరుగుతున్న పనుల పురోగతి, నాణ్యత, నీటి నిల్వ, సరఫరా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భజలాల సంరక్షణకు జలధార కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అనంతరం నిమ్మనపల్లెలోని బాహుదా డ్యామ్‌ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. డ్యామ్ పరిస్థితి, నీటినిల్వ సామర్థ్యం, కాలువల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటివనరుల సంరక్షణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలో జలవనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు గ్రామీణా ప్రాంతాల్లో నీటిసమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన కార్యక్రమం

మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు

సిద్ధవటం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పి కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మండల కేంద్రమైన సిద్ధవటం చెంచులక్ష్మి కాలనీలో బుధవారం పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు బుధవారం మాట్లాడుతూ పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో చెంచులక్ష్మి కాలనీ నందు పరిసర శుభ్రత శారీరిక భద్రత గురించి ప్రజలకు వివరించడం జరిగిందని సీజన్ వ్యాధులు సోకకుండా గృహాల పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవడం తప్పనిసరిగా ఉండాలని సూచించారు శుభ్రంగా ఉంటే చికెన్ గున్య, మలేరియా, డెంగ్యూ ఇలాంటి వ్యాధుల నుండి విముక్తి పొంది ఆరోగ్య వంతులుగా ఉంటారని కాలనీవాసులకు తెలిపారు ప్రతి ఒక్కరూ శుక్రవారం మీ ఇంటిలోని నీటినంత పార, ద్రోసి కొద్దిసేపు నీటి తొట్టిలు, డ్రమ్ములు, వాటర్ ట్యాంకులు ఆరబెట్టి కొత్తనీరు పట్టుకోవాలని దీనివల్ల దోమలు ఉత్పత్తి చెందవని సూచించారు ఏదైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఏర్పడితే స్థానిక ప్రభుత్వ వైద్యశాల కెళ్ళి వైద్యుని సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, మోలాలి, హెల్త్ అసిస్టెంట్, వెంకటసుబ్బయ్య, ఎం.ఎల్, హెచ్ పి, లోకేశ్వరి ఆరోగ్య కార్యకర్త శారద, ఆశా వర్కర్ కళావతి, పాల్గొన్నారు.

మహానాడులో టీడీపీ శ్రేణుల జోష్

పెండ్లిమర్రి, మే 27, ప్రభాతవార్త:

మండలంలోని నందిమండలం, పెండ్లిమర్రి క్లస్టర్ల ఆధ్వర్యంలో తెదేపా మహానాడు కార్యక్రమానికి ముమ్మరంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రసంగం ఆనందంగా వింటూ జోష్ నింపిందన్నారు. నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, నారా లోకేష్‌లు యువతకు ఆదర్శంగా ఉన్నారని వారి సేవలను కొనియాడారు. తెదేపా పాలనలో మరింత అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన నాయకులు, కార్యకర్తలు

రాజుపాళెం, మే 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన మహానాడు కార్యక్రమంనకు మం డల పరిధిలోని గ్రామ గ్రామం నుండి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు 001 క్లస్టర్ ఇంచార్జ్, మాజీ జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యం లో నిర్వహించారు. తొలుత టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటమునకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగంను వర్చువల్ విధానంతో భారీ స్క్రీన్ పైన ప్రత్యక్ష ప్రసారంను వీక్షించారు. ఈ కార్యక్రమమునకు పరిశీలకురాలు కొండవేటి భావన, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డిలు పాల్గొని కార్యక్రమంను పరిశీలించారు. టిడిపి నాయకులు, కార్యకర్తల్లో మహానాడు కార్యక్రమంలో కొత్త ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, చాపాడు కాలువ డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ డి.రామచంద్రారెడ్డి, మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ బి.జయరాం రెడ్డి, టంగుటూరు సొసైటీ ప్రెసిడెంట్ ఎం.ఖాదర్ బాషా మరియు మండల టిడిపి కమిటీ సభ్యులు అన్ని గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు 11వ క్లస్టర్‌లో
ఘనంగా మహానాడు వేడుకలు

ప్రొద్దుటూరు మే 27 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 11వ క్లస్టర్‌లో ఇంచార్జ్ తలారి రమేష్ మరియు టిడిపి పార్లమెంటు నియోజకవర్గ కార్యదర్శి తలారి పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వర్చువల్ మహానాడు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి రోజు జరిగిన మహానాడు వేడుకలలో పలువురు టిడిపి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వైఎస్ జబీఉల్లా రాష్ట్ర వక్ఫ్ డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్ మాజీ కౌన్సిలర్ షేక్ నూరి మరియు క్లస్టర్ పరిధిలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికై తెలుగుదేశం పార్టీ పుట్టిందని మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలకు అండగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత నందమూరి తారక రామారావుకి దక్కుతుందని పేర్కొన్నారు అనంతరం పార్టీ పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రజాభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు ఆ మహనీయుల అడుగుజాడల్లో పార్టీ బలోపేతం కోసం మనమంతా కృషి చేయాల్సి న అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో 11వ క్లస్టర్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు డీలర్ కాచన శ్రీనివాసులు రెడ్డి ఖలీల్ గౌస్ మాజికల్ సర్ కమాల్ తలారి దినకర్ పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

మైదుకూరు మే 27, ప్రభాతవార్త:

మైదుకూరు పట్టణంలోని క్లస్టర్ పరిధిలో 27, 28 తేదీలలో నిర్వహిస్తున్న వనిపెంట రోడ్డు శ్రీనివాస కళ్యాణ మండపంలో వర్చువల్ మహానాడు కార్యక్రమంలో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ముందుగా పట్టణ కడప రోడ్డు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీని స్థాపించిన ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలను స్మరించుకున్నారు. అనంతరం క్లస్టర్ పరిధిలో నిర్వహిస్తున్న వర్చువల్ మహానాడు కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేసి ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. క్లస్టర్ పరిధిలోని భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకుల ప్రసంగాలను నాయకులు కార్యకర్తలతో శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కూడా వీక్షించారు. తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు విజయవంతం చేయాలనే ఉద్దేశంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పి రవీంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల.క్రిష్ణయ్య, ధనపాల జగన్, ఆర్.శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, కోనా.సుబ్బారావు, భీమయ్య, ఉప్పుగుంటపల్లి. కిషోర్ యాదవ్, సిండికేట్ బ్యాంక్ సొసైటీ చైర్మన్ పాశం. మారుతి, మేకల.బాబు, ఎఫ్ఎం ఇస్మాయిల్, రామచంద్రనాయుడు, శీర్ల.నాగమోహన్, చిగురుపాటి సుబ్బరాయుడు, పామిడి. నాగేంద్ర యాదవ్, తుపాకుల రమణ, భూమిరెడ్డి. రమణ, లక్ష్మీనారాయణ పలువురితోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువత మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ

తెలియజేశారు. నియోజకవర్గంలోని పది క్లస్టర్లలో జరిగిన మహానాడు సంబరాలకు తరలి వచ్చిన పార్టీ శ్రేణులకు జగన్మోహన్ రాజు రుచికరమైన వంటలతో ఆతిథ్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రతాప్ రాజు, డాక్టర్ సుధాకర్, గన్నే సుబ్బనరసయ్య నాయుడు, దొంతం శివప్రసాద్, డాక్టర్ నవీన్, టి లక్ష్మీనారాయణ, గుల్జార్ భాష, కొండూరు శరత్ కుమార్ రాజు, మనుబోలు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ళ చంద్రమోళి, మేడికొండ రవికుమార్, డిఆర్ఎల్ మనీ, అడపాల శ్రీనివాసులు, హరి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గజ్జల వెంకటేశ్వర రెడ్డికి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

ప్రొద్దుటూరు అర్బన్, 27 మే, ప్రభాతవార్త



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించారు. స్థానిక మన ప్రజా సేవా సమితి కార్యాలయంలో బుధవారం ఆయనకు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, టిడి వరుణ్ కుమార్ రెడ్డి, ఆర్ ప్రభు కుమార్ల చేతులమీదుగా రికార్డ్ సర్టిఫికెట్ మెడల్, బ్యాడ్జి, కార్ స్టిక్కర్ 2026 ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ పుస్తకాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ గ్రంథము సుగంధాన్ని వెదజల్లుతుందని అటువంటి గ్రంథాల నిలయమైన ఆలయమే గ్రంథాలయమని జ్ఞాననిది భాండాగారమని భావి సమాజ నిర్మాతలైన మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలన్న సత్సంకల్పంతో 1111 మంది విద్యార్థులను శాశ్వత సభ్యులుగా చేర్చి వారికి గ్రంథ పఠనం అలవరచాలన్న సమున్నత ఆశయంతో గజ్జల వెంకటేశ్వర రెడ్డి నిర్వహించిన కార్యక్రమం అభినందనీయం ఆదర్శనీయమని తెలిపారు. ఆ గ్రంథాలయములో ఉన్న గ్రంథాలను పఠించుట ద్వారా మనిషి మనీషిగా తీర్చిదిద్దబడతాడని సమాజ హితులుగా మారతారని తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం మా తల్లిదండ్రులు చేసిన పూజాఫలం గా భావిస్తున్నానని ఈ విజయం జన్మస్థలమైన నాగులపల్లె మరియు నివాస స్థలమైన ప్రొద్దుటూరు వాసులందరిదని సగర్వంగా చెబుతున్నానని తెలిపారు. ఈ స్థానం ద్వారా నా బాధ్యత మరింత పెరిగినదని శక్తి వంచన లేకుండా నా జీవితకాలమంతా సమాజ హితం కోసం కృషి చేస్తానని సహకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మన ప్రజా సేవాసమితి కార్యవర్గానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ మా సంస్థ గౌరవాధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి సార్ కు ఇంత గొప్ప స్థానం లభించడం ఆ కార్యక్రమాన్ని మా కార్యాలయంలో జరుపుకునే అవకాశం కల్పించడం మాకు ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎంపీ ఎస్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీటెక్ భాష, దొంతు మురళీకృష్ణ, రిటైర్డ్ హెచ్ఎంలు పాలగిరి కేశవరెడ్డి, కొండారెడ్డి, సుబ్బరాయుడు, కోనేటి సుధాకర్ రెడ్డి, ఎల్వి రమణయ్య, నడిగడ్డ సుధాకర్, బాల శివారెడ్డి, సుబ్బారెడ్డి, జీవి కమల బాంధవ రెడ్డి, నీలకంఠారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, దరిషా సత్యనారాయణ, ఫర్హాన్ మన ప్రజా సేవాసమితి కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విజయన్ నివాసాలపై
ఈడీ దాడులు ఖండనీయం

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేలు అర్బన్, మే 27 ప్రభాతవార్త

కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నివాసాలపై ఈడీ దాడులు నిర్వహించడం దుర్మార్గమైన చర్య అని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆరోపించారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీని రాజకీయ ప్రత్యర్థులపై ఉపయోగించే సాధనంగా మార్చుకుందని ఆయన అన్నారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ప్రతిపక్ష నాయకులపై దాడులు నిర్వహిస్తూ ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నారని విమర్శించారు. గతంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై కూడా ఇలాంటి చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌పై కుట్రపూరితంగా బురద చల్లేందుకు పథకం ప్రకారమే ఈడీ దాడులు నిర్వహించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకున్న వెంటనే తిరువనంతపురంలోని నివాసాలపై దాడులు జరపడం కక్షపూరిత చర్యేనన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఎన్ఐఏ వంటి సంస్థలను ప్రతిపక్షాలపై ఉపయోగిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. పినరయి విజయన్ నాయకత్వంలోని కేరళ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అవినీతి రహిత పరిపాలన అందించిందని, పేదరిక నిర్మూలనలో దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వ కక్షపూరిత చర్యలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ముడియం చిన్ని హెచ్చరించారు.

33 శాతం మహిళలకు కేటాయింపు చారిత్రక నిర్ణయం

వేముల మండలంలో ఘనంగా ప్రారంభమైన టీడీపీ మహానాడు కార్యక్రమం

పులివెందుల మే 27 ప్రభాత వార్త :

మహానాడు కార్యక్రమం వీక్షిస్తున్న దృశ్యం

హాజరైన నాయకులు కార్యకర్తలు

వేముల మండల కేంద్రంలో బుధవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ప్రధాని ఇచ్చిన ఇంధన పొదుపు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించడం విశేషంగా నిలిచింది. మండల కేంద్రంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంగళగిరి నుంచి ప్రత్యక్ష ప్రసారమవుతున్న మహానాడు సందేశాన్ని స్క్రీన్ ద్వారా వీక్షించారు. నియోజవర్గ వ్యాప్తంగా క్లస్టర్ విధానములో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పేర్ల పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ 2029 ఎన్నికల నుంచి పార్టీ తరఫున మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే తీర్మానం చేయడం చారిత్రక నిర్ణయమని పేర్కొన్నారు. మహిళా బిల్లు ఇంకా పూర్తిగా అమలులోకి రాకపోయినా టీడీపీ ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయంతో అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బయనపల్లెలో ఘనంగా మహానాడు

బద్వేల్ అర్బన్, మే 27, ప్రభాతవార్త

మహానాడు–2026 కార్యక్రమం బుధవారం బద్వేలు మండలంలోని బయనపల్లి బో జ్జిరెడ్డి కళ్యాణ మండపంలో డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేలు మహానాడు అబ్జర్వర్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఓబుళాపురం రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బద్వేలు మాజీ మండల అధ్యక్షులు బీరం జయరామిరెడ్డి, బద్వేలు మాజీ జడ్పీటీసీ బీరం శిరీష రెడ్డి, కడప జిల్లా యువజన మాజీ వైస్ ప్రెసిడెంట్ భూసిరెడ్డి ధర్మ రెడ్డి, టీడీపీ మండల సీనియర్ నాయకులు బీరం మల్లికార్జున రెడ్డి, బిజీవేముల రమణారెడ్డి, నాగిరెడ్డి రమణారెడ్డి, గాజులపల్లె సత్యనారాయణ రెడ్డి, బిజీవేముల చంద్రశేఖర్ రెడ్డి, కొంకుల రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ టిడిపి అంటే పేదల పార్టీని ప్రజా సంక్షేమ ధ్యేయంగా పార్టీ ప్రారంభించబడిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పటికే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ముఖ్యంగా మహిళా సంక్షేమ ధ్యేయంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టిడిపి పార్టీకే చెందుతుందన్నారు. రాష్ట్ర భవిష్యత్తుపై నిరంతరం పాటుపడే గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. మహానాడు కార్యక్రమం విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే మే 28వ తేదీన జరగబోయే మహానాడు రెండవ రోజు కార్యక్రమానికి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.



ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్చండి

కలసపాడు, మే 27 ప్రభాతవార్త:

నాణ్యమైవిద్యతో పాటు, క్రమశిక్షణ, నైతికవిలువలు, పెద్దలపట్ల గౌరవం లాంటి విలువలు నేర్పే, అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ బడిలోనే పిల్లలను చేర్పించాలని కలసపాడులోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం , ఉపాధ్యాయులు కోరారు. బడి పండుగ కార్యక్రమంలో భాగంగా బుధవారం కలసపాడులోని ఆదర్శప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభుత్వపాఠశాల ప్రాధాన్యతను వివరిస్తూ, పిల్లలను చేర్పించాలని కలసపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, రమణారెడ్డి, చెన్నయ్య, శివారెడ్డిలు మాట్లాడుతూ, పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే వారికి చదువు చెప్పే బాధ్యత మాది అని హామీ ఇవ్వడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలల యందు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ఉచిత విద్యతోపాటు, ఆహ్లాదకరమైన తరగతి గదులు, నాణ్యమైన సన్న బియ్యంతో కూడిన రుచికరమైన మధ్యాహ్నం భోజనం, మంచి పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్కులు, బ్యాగులు, యూనిఫాం, బూట్లు, రకరకాల ఆట వస్తువులతో పాటు, గ్రంథాలయ పుస్తకాలు, విలువైన బోధనోపకరణాలు, తల్లికి వందనం లాంటి ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే ఉన్నాయన్నారు. శుభ్రమైన తాగునీరు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, వాటిని శుభ్రపరచడానికి ఆయా లాంటి ఎన్నో సదుపాయాలు ఉన్నందున ఆలోచించి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మంది పిల్లలను అడ్మిషన్ చేయించారు.



వైభవంగా అయోధ్య
బాలరాముని శోభాయాత్ర

బద్వేల్ అర్బన్ మే 27 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సి పాలిటీ పరిధి శివానగర్ రామాలయం నుండి బుధవారం ఉదయం అయోధ్య రామ మందిరం బాలరాముని శోభాయాత్ర కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో భక్తులు పోటెత్తారు, రామాలయం కమిటీ సభ్యులు వార్డు ప్రజలు మడికల గోపయ్య లాయం చిన్న తంగా బాలరాజు నాగార్జున పిట్టా వేణు రమణ రవి కేశవ మరియు పలువురు ఆధ్వర్యంలో అయోధ్య బాల రాముని శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం రామాలయంలో స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకం తదితర ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు, శివనగర్ ప్రాంతంలోని అనేకమంది భక్తులు భక్తిశ్రద్ధలతో అయోధ్య బాల రాముని విగ్రహాన్ని సందర్శించి స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు, అనంతరం అయోధ్య బాల రాముని విగ్రహం నిర్వాహకులు నరసింహ స్వామి వారి శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం గురించి పలువురి భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో శివానగర్ కాలనీలోని భక్తులు పాల్గొన్నారు.